క్లుప్తంగా

17 నుంచి సంగమేశ్వరుడి బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్న ఈఓ, ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు

కూడేరు: దక్షిణ భారత దేశంలోని శివాలయాల్లో ఒక్కటిగా ఖ్యాతిగాంచిన కూడేరు శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 17 నుంచి జరగనున్నట్లు ఆలయ ఈఓ రమేష్‌బాబు, ధర్మకర్త రామదుర్గం కిష్టప్ప తెలిపారు. గురువారం సంగమేశ్వరిడి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆలయంలో వారు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి 25 వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయన్నారు. 23న ఉదయం 10:45 నిమిషాలకు మడుగు తేరు, సాయంత్రం 5:30 గంటలకు రథోత్సవం ఉంటుందన్నారు. ఆలయ కమిటీ సభ్యులు శంకర్‌రెడ్డి, పద్మావతి, అలివేలమ్మ, లీలావతి, ప్రతిభా భారతి, శ్రీనివాసులు, పురోహితులు శివశంకర్ శాస్త్రి, మహేష్, ప్రవీణ్ స్వాములు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఆర్డీఓ రాణీసుష్మిత,చిత్రంలో డీఎస్పీ శ్రీనివాసులు

కళ్యాణదుర్గం: ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీఓ డాక్టర్ రాణీ సుస్మిత సూచించారు. గురువారం స్థానిక ఈద్గా మైదానం వద్ద ముస్లింలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాసులుతో కలిసి ఆర్డీఓ మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఓటు హక్కు బలమైన మార్గమన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు వినియోగంలో ఏవైనా అభ్యంతరాలుంటే అధికారులను సంప్రదించాలని ఆర్డీఓ సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల డీటీ వెంకటేశులు, సీఐలు హరినాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

మహంతపురంలో సమావేశం

కుందుర్పి: మండలంలోని మహంతపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు మహంతపురం పంచాయతీ నుంచి ప్రతి బూత్‌లోనూ అత్యధిక మెజార్టీ రావాలని నాయకులు కోరారు.

ఖాజీగా ఎలా నియమిస్తారు?

బొమ్మనహాళ్: గుట్టు చప్పుడు కాకుండా ఖాజీగా ఎలా నియమిస్తారని దర్గాహొన్నూరుకు చెందిన ముస్లిం సంఘం సభ్యులు ప్రశ్నించారు. గురువారం సర్మాస్, షఫీ, రజాక్‌సాబ్, ఖాజావలి విలేకరులతో మాట్లాడారు. కల్లుహోళకు చెందిన యూసఫ్ వలిను ఖాజీగా నియమిస్తూ ఎలా ఉత్తర్వులు ఇస్తారని ప్రశ్నించారు. సోమవారం జిల్లా కలెక్టర్‌ను, వక్ఫ్‌బోర్డు సభ్యులను కలిసి ఈవిషయంపై ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కోఆప్షన్ మెంబరు మాబుసాబ్ పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

గుమ్మఘట్ట: ఓటర్లు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని డీఎస్పీ శ్రీనివాసులు తెలియజేశారు. తాళ్లకెర, పూలకుంట, గోనబావి, 75వీరాపురం గ్రామాల్లో పారామిలటరీ దళాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. రూరల్ సీఐ జె.ప్రసాద్, బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ సుమిత్‌కుమార్ శర్మ, సీఐలు రాజన్‌త్యాగి, కుల్దీప్‌సింగ్ రాథోడ్, ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఈడిగ,గౌడ్ సంఘం అధ్యక్షుడిగా మర్రిస్వామి

రాయదుర్గం: రాయదుర్గం నియోజకవర్గం ఈడిగ,గౌడ్ సంఘం నూతన అధ్యక్షుడిగా మర్రిస్వామి ఏకగ్రీంగా ఎంపికైనట్టు సంఘం ప్రతినిధులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో వారు సమావేశమై నూతన బాడీని ఎంపిక చేసుకున్నట్టు వివరించారు. అధ్యక్షుడితో సహా ఉపాధ్యక్షుడిగా బానేపల్లి అశోక్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఈడిగ,గౌడ్ సంఘం నాయకులు బేలోడు వెంకటేశులు, టీ వీరాపురం అశోక్, నేత్రపల్లి మాజీ సర్పంచ్ ఏకాంతప్ప, దాసప్ప, అశోక్, శివానంద, అంజి, రమేష్, ఈశ్వర, హనుమంతరాయుడు, శేషాద్రి, నాగరాజు, రాంబాబు పాల్గొన్నారు.

వైభవంగా అక్కమాంబ జాతర



ప్రత్యేక అలంకరణలో అక్కమాంబ

కంబదూరు: ఉగాది ఉత్సవాల్లో భాగంగా అమ్మమాంబ జాతర గురువారం వైభవంగా జరిగింది. స్థానిక చెరువు కట్ట వద్ద ఉన్న అక్కమాంబ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు నిర్వహించారు. అంతకు ముందు మాజీ ఎంపీటీసీ వడ్డే వెంకటప్ప కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి, అమ్మవారికి సమర్పించారు. జాతరకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తరలివచ్చారు.

భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్



ఉరవకొండ ఈద్గా మైదానంలో ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



రాయదుర్గం: శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు



ఉరవకొండ: శుభాకాంక్షలు తెలుపుతున్న విశ్వేశ్వరరెడ్డి, ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ: నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఈదుల్‌ఫిత్ర్ (రంజాన్) వేడుకలు గురువారం నిర్వహించుకున్నారు. స్థానిక ఈద్గా మైదానంలో వేలాది మంది ముస్లింలు ఈద్ సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఖ్వాజీలు ఈద్ ప్రాముఖ్యతను వివరించారు. పవిత్ర ఖురాన్ అవతరించిన ఈమాసంలో ఉపవాసాలు ఆచరిస్తు అల్లాహ్ ధ్యానంలో ఉండటం ఎంతో గొప్ప విషయమన్నారు. ప్రార్థనల అనంతరం దువా చేశారు.

ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న విశ్వేశ్వరరెడ్డి.. : ఈద్గా మైదానంలో ఈదుల్ ఫిత్ర్ ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఆయన తనయుడు ప్రణయ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈద్గాలకు పోటెత్తిన ముస్లింలు

రాయదుర్గంటౌన్: నియోజకవర్గ వ్యాప్తంగా రంజాన్ వేడుకలను (ఈదుల్ ఫిత్ర్) ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని ఈద్గా మైదానాలు, బళ్లారి రోడ్డులోని దర్గా మసీదులో ఈదుల్ ఫిత్ర్ ప్రత్యేక నమాజ్ చేశారు. బళ్లారి రోడ్డు ఈద్గా మైదానంలో ప్రభుత్వ ఖాజీ సైపుల్లా, కణేకల్లు రోడ్డు ఈద్గా మైదానంలో ప్రభుత్వ ఖాజీ అతావుర్ రెహమాన్ ఆధ్వర్యంలో సామూహిక ప్రార్థనలు చేశారు.

వేడుకల్లో మెట్టు గోవిందరెడ్డి: పట్టణంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ నేతలు గౌని ఉపేంద్రరెడ్డి, వలిబాషా, శ్రీనివాసయాదవ్, పొరాళ్ల శివకుమార్, అరవా శివప్ప, కౌన్సిలర్లు ఫకృద్దీన్, షబ్బీర్, పొరాళ్ల గోవిందరాజులు, దేవరాజు, డిష్ గోవిందు, వన్నూరుస్వామి, కోఆప్షన్ సభ్యుడు దిలావర్‌బాషా, నిజాముద్దీన్, బషీర్, సునార్ ఇస్మాయిల్, కృష్ణమూర్తి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



రాయదుర్గం బళ్లారి రోడ్డు ఈద్గాలో సామూహిక ప్రార్థనలకు భారీ సంఖ్యలో హాజరైన ముస్లింలు

కణేకల్లు: కణేకల్లులో గురువారం ఈదుల్ ఫిత్ర్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మౌలానా మక్సూద్ ఆలమ్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం 9:30 గంటలకు సామూహిక నమాజ్, దువా చేశారు. మెట్టు విశ్వనాథ్‌రెడ్డి ముస్లింలను కలిసి ఈద్ ముబారక్ చెప్పారు. ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.జయరామిరెడ్డి, రమణారెడ్డి, లోకేష్‌రెడ్డి, ఎంపీటీసీ వన్నూరుషా, మైనార్టీ నాయకులు టీఎస్ఎస్ రౌఫ్, చిన్న సర్మస్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ స్నేహభావంతో మెలగాలి

కళ్యాణదుర్గం: మహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో నడుస్తూ ప్రతి ఒక్కరూ స్నేహ భావంతో మెలగాలని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య అన్నారు. గురువారం పట్టణంలోని ఈద్గా మైదానంలో రంజాన్ ఉపవాస ప్రార్థనలు జరిగాయి. నాయకులు తిప్పేస్వామి, మాదినేని ఉమా మహేశ్వర నాయుడు పాల్గొన్నారు.

కంబదూరు: మండలంలో రంజాన్ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గురువారం ఉదయం ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముతవల్లిలు ఖురాన్‌లోని ఆధ్యాత్మిక సందేశాన్ని ముస్లింలకు బోధించారు. ముతవల్లి బాషా, అల్లాబకాష్, రఫీ, జబీవుల్లా, డీలర్ షరీఫ్, కోఆప్షన్ మెంబర్ ఫయాజ్, మైనార్టీ నాయకులు దాదు, అబ్బాస్, ముజామిల్ పాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలోని శెట్టూరు, ములకలేడు, లక్ష్మంపల్లి, బచ్చేహళ్లి, కనకూరు, అయ్యగార్లపల్లి, మాకోడికి, చిన్నంపల్లి, చెర్లోపల్లి గ్రామాల్లో ఉదయమే ఈద్గాలకు చేరుకున్న ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

గుమ్మఘట్ట: కలుగోడు, తాళ్లకెర, బీటీపీ, గోనబావి, గుమ్మఘట్ట, నేత్రపల్లి, బేలోడు, భూపసముద్రం, మారెంపల్లిలో గురువారం రంజాన్ వేడుకలు జరిపారు.

కూడేరు: మండల వ్యాప్తంగా ముస్లింలు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

బెళుగుప్ప: మండలంలోని శీర్పి, గుండ్లపల్లి, గంగవరం, హనిమరెడ్డిపల్లి, కాలువపల్లి తదితర గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు.

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, దర్గాహొన్నూరు, ఉంతకల్లు, కల్లుహోళ, నేమకల్లు, గోనేహాళ్, శ్రీధరఘట్ట, గోవిందవాడ, బొల్లనగుడ్డంలో రంజాన్ వేడుకలు జరిపారు.

కళ్యాణదుర్గం రూరల్: నుసికొట్టల రంజాన్ వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నేతలు తిప్పేస్వామి, మాదినేని ఉమా మహేశ్వరనాయుడు గురువారం పాల్గొన్నారు. మున్సిపాల్ వైస్ చైర్మన్ జయం ఫణి, మానిరేవు సర్పంచ్ జొజిరెడ్డి, ఎంపీటీసీ బిమయ్య, ఉపసర్పంచ్ విజలక్ష్మి, సత్తి, దొడగట్ట నారాయణ, చంద్రరెడ్డి, రాజారెడ్డి, శ్రీరామ్‌నాయక్, దొగులనాయక్ పాల్గొన్నారు.

విడపనకల్లు: వేల్పుమడుగు, పాలికి, పాల్తూరు, వి.కొత్తకోట, గడేకల్లు తదితర గ్రామాల్లో ముస్లింలు రంజాన్ వేడుకలు నిర్వహించారు.



కంబదూరు ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



బీటీపీలో ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



కుందుర్పిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



శెట్టూరులోని ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ప్రార్థనల్లో పాల్గొన్న రంగయ్య, నాయకులు తిప్పేస్వామి, ఉమా మహేశ్వర నాయుడు



కణేకల్లులోని ఈద్గాలో నమాజ్ చేస్తున్న ముస్లింలు



కూడేరు: ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



గోవిందవాడలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కుందుర్పి: ఎనుములదొడ్డి గ్రామంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం పేదలకు దాన ధర్మాలు చేశారు.



శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు

ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయం

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి, పైలా, గిరిజమ్మ

వజ్రకరూరు: త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి,వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహాయ్య జెడ్పీచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఏడీసీసీబీ చైర్‌పర్సన్ లిఖిత అన్నారు. గురువారం సాయంత్రం కొత్తకడమలకుంట, పాతకడమలకుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. స్థానిక సుంకులమ్మ ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటా ప్రచారం చేశారు.

పయ్యావుల సినీ యాక్టర్‌ను మించి నటిస్తున్నాడు..

అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పైలా, జెడ్పీచైర్‌పర్సన్ గిరిజమ్మ, జమ్మ, ఏడీసీసీబీ చైర్‌పర్సన్ లిఖిత తదితరులు మాట్లాడారు. రాష్ట్రంలో ఎంపీ, ఎమ్మెల్యే అన్ని స్థానాల్లోనూ వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించడానికి, మరో మారు సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ కొత్త డ్రామాలకు తెరలేపారన్నారు. ఇన్నాళ్లు వలంటీర్లపై విషం చిమ్మినా చంద్రబాబు.. ఉన్నట్లుండి వలంటీర్లపై కపటప్రేమ చూపుతూ వేతనాలు పెంచుతామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు ఎన్నికలు దగ్గర పడినప్పుడే నియోజకవర్గ ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. ఎన్నికలొచ్చాయని పయ్యావుల ప్రజల వద్దకు వచ్చి కొత్త డ్రామాలు చేస్తున్నారని, సినీ యాక్టర్‌ను మించి నటిస్తున్నాడన్నారు. ప్రజలను ఓట్లడిగే హక్కు పయ్యావులకు లేదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, రైతు సంఘం జిల్లా నాయకుడు రాజారాం, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, మాజీ ఏడీసీసీబీ చైర్మన్ పామిడి వీరా, రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి , బీసీసెల్ జిల్లా కార్యదర్శి డిష్ సురేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, ఎంపీపీ రమావత్‌దేవి, వైస్‌ఎంపీపీ సుంకమ్మ, రైతు విభాగం అధ్యక్షుడు రామానాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, కిసాన్‌సెల్ కార్యదర్శి వీరభద్రగౌడ్, స్థానిక నాయకులు సద్దల సుంకప్ప, సుధాకర్, రామాంజినేయులు, సురేష్, వెంకటేష్, ఎర్రిస్వామి, రాజన్న, రవి, రాము, నెమలపల్లి సుధాకర్, రవి, రామాంజనేయులు, సరోజమ్మ , సాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కడమలకుంటలో నాయకులకు స్వాగతం పలుకుతున్న స్థానిక ప్రజలు, నాయకులు



కడలకుంటలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి, పైలా, గిరిజమ్మ, లిఖిత,తదితరులు

అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే

ఉరవకొండ: అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే అని ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, మార్కెట్‌యార్డు చైర్మన్ సుశీలమ్మ, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు చంద్రమ్మ, తిప్పయ్య, ఈడిగ ప్రసాద్ తదితరుల ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే అభ్యర్థి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి పూలే చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకూ న్యాయం

- ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 10 వ వార్డు మారెంపల్లి కాలనీలో పార్టీ నేత ఉమా మహేశ్వర నాయుడుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వద్దకు వెళ్లి సీఎం వైఎస్ జగనన్న చేసిన మంచిని వివరించారు. అనంతరం రంగయ్య మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వానికి జగనన్న ప్రభుత్వానికి మధ్య తేడాను గుర్తించాలన్నారు. రాబోవు ఎన్నికలకు మరోసారి ప్రజలను వంచించడానికి టీడీపీ, జనసేన, బీజేపీలు మూకుమ్మడిగా వస్తున్నాయన్నారు. ఎన్ని పార్టీలు గుంపులుగా వచ్చినా జగన్‌ను ఎవ్వరూ ఓడించలేరని చెప్పారు. అనంతరం చిరు వ్యాపారులు, తోపుడు బండ్లు, కిరణా తదితర దుకాణాల వద్ద ఓట్లను అభ్యర్థించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, కౌన్సిలర్లు లక్ష్మన్న, సీనియర్ నాయకులు దొణస్వామి, సుధీర్, గోళ్ల సూరి, దొడగట్ట నారాయణ, దొణతిమ్మప్ప, రేవన్న గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, బిక్కిహరి, పరంధామరెడ్డి, మల్లికార్జున, ఉమేష్, నల్లప్ప, బిక్కిహరి, మంజునాథ్ చౌదరి, ఆనంద్, నరేష్, వేణు, ఓబయ్య రాము, మల్లి, రామిరెడ్డి పాల్గొన్నారు.



మారెంపల్లి కాలనీలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, పార్టీ నేత ఉమా

ఆదర్శ ప్రాయుడు జ్యోతిరావు పూలే

కళ్యాణదుర్గం: ఆదర్శ ప్రాయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలారి రంగయ్య అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యదర్శి తిప్పేస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, కౌన్సిలర్ లక్ష్మన్న, సీనియర్ నాయకులు తిరుమల వెంకటేశులు, జేసీఎస్ కన్వీనర్ అంజనేయులు, ఎంఎస్ రాయుడు, మల్లికార్జున, తిప్పేస్వామి, వీరాంజనేయులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి సీఎంను చేసుకుందాం

కణేకల్లు: సంక్షేమ సారథి జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామని వైఎస్సార్‌సీపీ యువనేత మెట్టు విశ్వనాథరెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని నాగేపల్లి, తుంబిగనూరు, ఎస్.హనుమాపురం గ్రామాల్లో గురువారం 'ఇంటింటికీ మెట్టు' కార్యక్రమాన్ని 'విశ్వ' నిర్వహించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, తుంబిగనూరు సర్పంచు ఫణీంద్రగౌడ్, ఎంపీటీసీ జయరాం, స్థానిక నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ప్రకాష్‌తో కలిసి మెట్టు విశ్వ ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా మెట్టు గోవిందరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలుపించాలని కోరారు. మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, మాజీ సభ్యురాలు పాటిల్ నాగిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణీ, వైఎస్సార్‌సీపీ నాయకులు హర్షవర్ధన్, సంతోష్, సురేంద్ర, వడ్డేరవీంద్ర, ఉమమహేశ్వర్, రమేష్, నారాయణస్వామి, ఆనంద్‌గౌడ్, మల్లిఖార్జున, హనుమంతు, నాగరాజుగౌడ్, యువరాజు, రమణారెడ్డి, సర్పంచులు రామాంజనేయులు, కోకుర్తి భాస్కర్‌రెడ్డి, సొల్లాపురం భాస్కర్‌రెడ్డి, వైస్ సర్పంచు అనిల్‌కుమార్, మాజీ సర్పంచు పాటిల్ బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎస్.హనుమాపురంలో ప్రచారం చేస్తున్న దృశ్యం

సంక్షిప్త సమాచారం

24 మద్యం ప్యాకెట్ల పట్టివేత

గుమ్మఘట్ట: మండలంలోని గొల్లపల్లి చెక్‌పోస్టు వద్ద 24 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. రాయదుర్గం మండలం డి.కొండాపురానికి చెందిన బసవరాజు అనువ్యక్తి నుంచి ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని, అతనిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

కూడేరు: మండలంలోని కలగళ్లలో రాధమ్మ అనే మహిళ నుంచి కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శివరాముడు గురువారం తెలిపారు. రాధమ్మ ఇంటిని సోదా చేయగా మద్యం పట్టుబడినట్లు తెలిపారు.

17 కర్ణాటక మద్యం బాటిళ్లు...

కళ్యాణదుర్గం రూరల్: మండల పరిధిలోని ముద్దినాయనపల్లి గ్రామ శివారులో శివ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి, అతని నుంచి 17 కర్ణాటక మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ చంద్రశేఖర్ గురువారం తెలిపారు.

నేడు ఉచిత ఆరోగ్య సురక్ష

శెట్టూరు: మండలంలోని చిన్నంపల్లిలో ఉచిత ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈఓఆర్డీ రఘురామరావు తెలిపారు. శుక్రవారం గ్రామంలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

నేడు మెట్టు బైక్ ర్యాలీ

బొమ్మనహాళ్: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ రామాంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ఉద్దేహాళ్ గ్రామం నుంచి ఉంతకల్లు గ్రామం వరకు బైక్ ర్యాలీ జరుగుతుందన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న షేక్షానుపల్లి టీడీపీ నాయకులు



చిన్నముష్టూరు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్న దృశ్యం



కూడేరు: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర రెడ్డి

ఉరవకొండ: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు ఊపందుకున్నాయి. గురువారం ఉరవకొండలో షేక్షానుపల్లి, చిన్నముష్టూరు గ్రామాలకు చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరిలో షేక్షానుపల్లికి చెందిన టీడీపీ ముఖ్యనేత జేసీబీ పూసల రమేష్ ఆధ్వర్యంలో చిన్నముష్టూరుకు చెందిన 20 వడ్డెర్ల కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. షేక్షానుపల్లికి చెందిన బాన్నేల రమేష్, రామిరెడ్డి, కొమ్మే ఈశ్వర్, ప్రసాద్, దాదా, గౌరవ పవన్, రాజప్ప, అయ్యప్పరెడ్డి, మల్ల య్య, మల్లికార్జున, గోపాల్, విజయ్, సురేంద్ర, వన్నూర్‌స్వామి చేరారు. చిన్నముష్టూరులో నాగరాజు, లాలుస్వామి, తిమ్మప్ప, మల్లి, రాధమ్మ, వీరాంజి, శంకరప్ప, సాయి, ఓబులరాజు, వీరాంజనేయులు, కృష్ణమూర్తి, సూరి, లాలుస్వామి, రామాంజనేయులు, వన్నూర్‌స్వామి ఉన్నారు. ఎంపీపీ నరసింహులు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, నాయకులు పా ల్గొన్నారు.

కూడేరు: ఉరవకొండలోని పార్టీ కార్యాలయంలో మరుట్ల-2వ కాలనీకి చెందిన టీడీపీ నేతలు గొల్ల రవి, కురుబ రామన్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో గురువారం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి, ఆహ్వానించారు. ఎంపీపీ నారాయణ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర, ట్రేడ్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మంజునాథ్ రెడ్డి, కూడేరు సింగిల్ విండో ప్రెసిడెంట్ గంగాధర్, నాయకులు తుప్పటి హరీష్, నాగరాజు, నీలకంఠ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: శెట్టూరు మండలం అడవి గొల్లపల్లికి చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. గురువారం పట్టణంలోని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో టీడీపీకి చెందిన సుంకప్ప, వడ్డే తిమ్మయ్య, వడ్డే అశోక్, వడ్డే రవి, వడ్డే నగేష్, చిన్న నగేష్, గంగాధర్, చిన్న గంగాధర్, అనిత, నాగమణి, చిన్న నాగమణి, గీతమ్మ, నాగలక్ష్మి, త్రివేణి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, నాయకులు ఎంఎస్ హనుమంతరాయుడు, తిప్పేస్వామి, ఎర్రిస్వామి, నరసింహులు, కౌన్సిలర్ లక్ష్మన్న, చరణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

కంబదూరు: మండలంలో టీడీపీకి భారీగా ఎదురుదెబ్బ తగులుతోంది. గురువారం ములకనూరు, కదిరిదేవరపల్లి గ్రామాలకు చెందిన మధుసూదన్, చాకలి నాగేంద్ర, బోయ సురేష్, శివన్న, ఎర్ర తిమ్మప్ప అనే టీడీపీ కార్యకర్తలు తలారి రంగయ్య, ఉమా మహేశ్వరనాయుడు సమక్షంలో వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ దొడగట్ట నారాయణ, తలారి సత్తి పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలారి రంగయ్య



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ తలారి రంగయ్య, ఉమా